## యోగాతో శారీరక దృఢత్వం.. మానసిక ప్రశాంతత




వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 22 జూన్, 2026 | పేజీలు :06


## ప్రపంచానికి భారతదేశం అందించిన
# అమూల్యమైన ఆరోగ్య సంపద 'యోగా'

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
### అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రపంచానికి భారతదేశం అందించిన అమూల్యమైన ఆరోగ్య సంపద యోగా అని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు.ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం–2026 సందర్భంగా ఆదివారం ఉ దయం హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్‌ఎస్)లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యోగ నిపుణుల సమక్షంలో ఆసనాలు, ప్రాణాయామం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన ప్రాచీన వారసత్వమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానానికి ప్ర తీకగా నిలిచిన యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాల్లో భాగమైందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు లభిస్తున్న ఆదరణ ప్రతి భారతీయుడికి గ ర్వకారణమన్నారు.ప్రస్తుత జీవనశైలి మార్పుల కారణంగా వెన్నునొప్పి, మెడనొప్పి, మో కాళ్ల నొప్పులు, రక్తపోటు, మధుమేహం వంటి అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి సమస్యలను నివారించడంలో యోగా, ప్రాణాయామం, ధ్యానం కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.యోగా సాధనకు ప్రత్యేక పరికరాలు, ఖరీదైన జిమ్‌లు లేదా పెద్ద ప్రదేశాలు అవసరం లేదని, ఇంట్లోనే కొద్దిపాటి స్థలంలో ప్రతి రోజూ కొంత సమయం కేటాయించి యోగా చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా మహిళలు, కుటుంబ సభ్యులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.విద్యార్థులకు యోగా, ప్రాణాయామం, ధ్యానం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, అనులోమవిలోమ, భ్రమరి వంటి ప్రాణాయామాలు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా యోగా గురువులు ప్రదర్శించిన వివిధ ఆసనాలు ఆకట్టుకున్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా క్రమశిక్షణతో యోగా సాధన చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆయుష్ శాఖ, క్రీడా శాఖ, యోగా శిక్షకులు, అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.యోగాను దినచర్యలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎం హె చ్ ఒ డాక్టర్ దుర్గా రామ్ కుమార్, డివైఎస్ ఓ ప్రశాంత్,డీపీఆర్ ఒఆయూబ్ అలీ, బోద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విష్ణువర్ధన్, సీనియ ర్ మెడికల్ అధికారి డాక్టర్ మహేందర్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీస ర్ డాక్టర్ భాను, డిప్యూటీ నోడల్ అధికారి డాక్టర్ జి రాము, డాక్టర్ శో భారాణి, డాక్టర్ సతీష్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ మమతా మాధవి, ఇన్స్‌పెక్టర్లు ప్రభు చైతన్య, రాజేందర్, వైద్య ఆరోగ్యశాఖ, ఆయుష్, జిల్లా స్పో ర్ట్స్ అథారిటీ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ తప్పి బోసిపోయిన
# కాళేశ్వరం ఆలయం




**ప్రజాపక్షం/కాళేశ్వరం;**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షి ణ కాశీగా ప్రసిద్ధి గాంచిన కాళేశ్వరం క్షేత్రంలో నిరంతరం భక్తులతో కళకళలాడిన కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం పునర్నిర్మానం సందర్భంగా ఆలయాన్ని మూసివేయడంతో కళ తప్పి బోసిపోయింది.ఆలయ పునర్నిర్మాణం పనులకు ప్రభుత్వం రూ.198 కోట్ల నిధులు మంజూరు చేయడంతో ఈ నెల 17న పనుల ముహూర్తానికి శ్రీకారం చుట్టారు.దీనిలో భాగంగా రెండు కిలోమీటర్ల దూరంలో గల ఆదిముక్తీశ్వర స్వామి అలయంలో భక్తుల దర్శనాలకు ప్రవేశం కల్పించారు.

# అడవిలో అక్షర వెలుగులు...రాష్ట్రంలో ములుగు నంబర్ వన్

### పదవ తరగతి ఫలితాల్లో అగ్రస్థానం...
### ఏజెన్సీ విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం



**ప్రజాపక్షం/ములుగు:** దట్టమైన అడవులు, గిరిజన గ్రామాలు, పరిమిత వనరులు..ఒకప్పుడు విద్యకు దూరంగా ఉన్న ములుగు జిల్లా నేడు రాష్ట్రంలోనే విద్యా రంగానికి ఆదర్శంగా నిలుస్తోంది. 2026 పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసి మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడం ద్వారా ములుగు మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు సాధించిన ఈ ఘనత ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు అద్దం పడుతోంది. జిల్లా వ్యాప్తంగా 3287 మంది విద్యారుథలు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 3264 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 1681 మంది, బాలికలు 1583 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలతో ములుగు జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది.

**ఏజెన్సీ విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో మెరిసింది..**

ఏజెన్సీ ప్రాంతానికి చెందిన విద్యార్థిని కోరంకున్నత్ కృష్ణ 589 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానం, రాష్ట్రంలో మూడవ ర్యాంక్ సాధించింది. ఆమె విజయం గిరిజన ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

**ఫలితాల వెనుక ప్రత్యేక కార్యాచరణ**

జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపు కోసం అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేశారు. 50 రోజుల యాక్షన్ ప్లాన్, ప్రత్యేక తరగతులు, మాక్ టెస్టులు, బలహీన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి, నిరంతర పర్యవేఓణ వంటి చర్యలు ఆశించిన ఫలితాలను ఇచ్చాయి. ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించడం, సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు.

**ప్రభుత్వ పాఠశాలలపై పెరిగిన నమ్మకం..**

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌళిక వసతులు, డిజిటల్ తరగతులు, నాణ్యమైన బోధన అందుబాటులోకి రావడంతో తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగింది. గతంలో ప్రయివేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపిన అనేక మంది ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పిస్తున్నారు. ఫలితంగా విద్యార్థుల నమోదు సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది.

**100 శాతం లక్ష్యంగా ముందడుగు**

రాబోయే విద్యా సంవత్సరంలో కూడా జిల్లా, రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విద్యా శాఖ అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

**ప్రతిభకు ప్రోత్సాహం**

విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నింపేందుక ఇటీవల ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 50 సైకిళ్లను పంపిణీ చేశారు. అలాగే అత్యుత్తమ ఫలితాలు సాధించినవిద్యార్థులనుఘనంగా సత్కరించి అభినందించా రు.

**విద్యా చైతన్యానికి ప్రతీక**

ఒకప్పుడు విద్యకు దూరంగా ఉన్న అటవీ, గిరిజన ప్రాంతాల్లో నేడు విద్యా వెలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల పట్టుదల కలిసి ములుగు జిల్లాను రాష్ట్ర విద్యా పటంలో అగ్రస్థానానికి చేర్చాయి. ములుగు విజయం కేవలం ఫలితాల ఘనత మాత్రమే కాదు...గిరిజన ప్రాంతాల్లో పెరుగుతున్న విద్యా చైతన్యానికి నిదర్శనం.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు అన్ని పార్టీలతో కమిటీ

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రతిపక్ష పార్టీలు ప్రజలకు పూర్తి నిజాలు చెప్పకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమకారులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బిజెపి నాయకులు పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. అక్రమ సంపాదనతో కూడబెట్టిన డబ్బుతో ప్రజలకు తాత్కాలిక ప్రయోజనాల పేరుతో వస్తువులు పంపిణీ చేయడం సిగ్గుచేటని, అలాంటి కార్యక్రమాలకు మాజీ మంత్రి హరీష్ రావు హాజరుకావడం బాధాకరమన్నారు.గతంలో కాంగ్రెస్ నాయకులపై దాడులు చేసిన వ్యక్తులే నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన కార్యక్రమాలను రాజకీయ వేదికలుగా మార్చి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు.వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మాడ వీధుల అభివృద్ధికి రూ.11 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించి జూన్ 12న రూ.19 కోట్ల నిధులు మంజూరు చేయించామని, వాటిని గత ప్రభుత్వ విజయాలుగా ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు.వరంగల్ నగరంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు అన్ని రాజకీయ పార్టీలు, సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి సంయుక్త కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన ప్రతిపాదించారు. నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి హైడ్రా తరహాలో తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.వైఎస్ఆర్ నగర్ భూముల అంశంపై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వరంగల్ నగరానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం నిధులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కొత్త విమానాశ్రయాలకు అనుమతులు వచ్చిన సమయంలో మామునూరు విమానాశ్రయం కోసం భూసేకరణ పూర్తిచేసినా నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ నుంచి భారీగా పన్నులు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తగిన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. మతపరమైన భావోద్వేగాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణకు చేసిన అభివృద్ధి పనులను వివరించాలని సవాల్ విసిరారు.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎప్పటికీ దుర్వినియోగం చేయనని, ప్రజల అభ్యున్నతి, అభివృద్ధే తన లక్ష్యమని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. పనిచేసే నాయకులను ప్రజలు ఆదరిస్తారని, అభివృద్ధి చేయలేకపోతే ప్రజలే పక్కన పెడతారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తోందని, మహనీయుల సేవలను స్మరించుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన సెంట్రల్ జీఎస్టి కమిషనర్

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను ఆదివారం సెంట్రల్ జీఎస్టి ప్రిన్సిపల్ కమిషనర్ రాకేష్ గోయల్ ఐఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి శేష వస్త్రాలను బహూకరించారు. వారికి ఆలయ చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట జీఎస్టి అసిస్టెంట్ కమిషనర్ రమణరెడ్డి ఐఆర్ఎస్, సూపరెండెంట్ సమ్మయ్య, జీఎస్టీ అధికారులు, సిబ్బంది, రామప్ప హరిత మేనేజర్ శ్రవణ్, టూరిస్ట్ పోలీస్ లు, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

## జయశంకర్ సార్‌కు ఘన నివాళి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొపెసర్ ఆచార్య జయశంకర్ సార్‌కు బిఆర్ఎస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించి చిత్రపటానికి పూలమాల వేశారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితి కార్యాలయ అవరణలో జయశంకర్ వర్ధంతిని పూరస్కరించుకోని బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచు కొత్తపెల్లి కోటిలింగాచారి తెలంగాణ సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ చేసిన సేవలను గుర్తు చేశారు . ప్రత్యేక రాష్ట్ర సాధనలో జయశంకర్ కీలక పాత్ర పోషించారని ఆయన సేవలు ఎప్పటికి మరువలేమని ,సిద్ధంతపరమైన మార్గదర్శకత్వం చేశారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో పాండవుల రాంబాబు ,తాడబోయిన విజయ్ ,మాటురి హరీష్ ,ఎండి సద్ధాం ,ఎడ్ల రాజేంధర్ ,జక్కుల రాజనర్సు ,పిట్టల ప్రవీణ్ ,సామల సాంబయ్య ,ఎండి నన్నేసాహెబ్ ,తంగేళ్ల వేణు పాల్గొన్నారు .

## తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి కార్యక్రమం

### ఏకశిలా పార్కులోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు, కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. హనుమకొండ లోని ఏకశిలా పార్కులోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తెలంగాణ తెలుగు అకాడమీ ఛైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ, హనుమకొండ తదితరులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ సాధనకు జరిగిన ఉద్యమంలో ఆచార్య జయశంకర్ సార్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఏకశిలా పార్కులోని జయశంకర్ సార్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, పలువురు అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు ఆచార్య జయశంకర్ కుటుంబ సభ్యులు, ప్రొఫెసర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ వర్ధంతి ప్రజా సంఘాల నివాళి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలోని ప్రజా గ్రంథాలయం వద్ద తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను, ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తన మేధస్సుతో, సిద్ధాంతాలతో ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ సిద్ధాంతకర్త, గౌరవనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం తెలంగాణ ఉద్యమ చరిత్రతో ముడిపడి ఉందన్నారు. నాటి ముల్కీ ఉద్యమం నుండి మలిదశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ఆయన చేసిన పోరాట్లాలు, చూపిన దిశానిర్దేశం ఎనలేనివని కొనియాడారు. తెలంగాణలో ఏం జరుగుతోంది? మన నీళ్లు, నిధులు, నియామకాలు ఎలా దోపిడీకి గురవుతున్నాయి అనే అంశాలపై స్పష్టమైన గణాంకాలతో ప్రజల్లో చైతన్యం తెచ్చిన మహనీయుడు జయశంకర్ సార్.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటికీ, ఆయన ఆశించిన "సామాజిక తెలంగాణ" సాధన దిశగా, సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు దక్కినప్పుడే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య,ముల్కనూరు సర్పంచ జీల ప్రమోద్ రెడ్డి ,మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు ,మాజీ సర్పంచ్ లు మాడుగుల కొమురయ్య, వంగ రామచంద్రం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవి,ఎదులాపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్ ,తాళ్లపల్లి ఆశీర్వాదం, పెట్టం కుమారస్వామి, సాతూరి రాజమౌళి, వేముల జగదీష్ ,గిరిమల్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేరుస్తుంది



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేరుస్తుందని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ అన్నారు . ఆదివారం మండలంలోని రుద్రగూడెం గ్రామ ఎస్‌సి కాలనీలో ఎస్‌సి సబ్ ప్లాన్ కింద 6 లక్షల నిధులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజురి ఇవ్వడంతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు . ఈ సందర్భంగాకాంగ్రెస్‌జిల్లా పార్టీ కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డితో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ మాట్లాడుతూ గ్రామాలలో వెనుక బడిన వర్గాల ప్రజలకు మౌళిక వసతులు కల్పించడమేకాంగ్రెస్‌ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు . గ్రామాలను అభివృద్ధిలోకి తీసుకు వచ్చేందుకు ఎంఎల్‌ఎ దొంతి మాధవరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు . ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని ,అర్హులైన ప్రతి పేద కుటుంబానికికాంగ్రెస్‌ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు . ఈకార్యక్రమంలోకాంగ్రెస్‌మండల పార్టీ నాయకులు ఎర్రబెల్లి రఘుపతిరావు ,మాలోతు ప్రతాప్‌సింగ్ ,గ్రామ పార్టీ నాయకులు అజ్మీర తిరుపతి ,శివాజీ ,వక్కల అయ్యప్ప ,చోటు ,మంద లింగారెడ్డి ,గాదె కర్ణాకర్ ,గద్దల సురేష్ ,రమేష్ ,బాలరాజ్ ,వార్డు సభ్యులు అజ్మీర శ్రీలతరాజు , గుండ్లపహాడ్ మాజీ సర్పంచు కట్టయ్య , తదితరులు పాల్గొన్నారు .

## డివైన్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

### యోగా గురువు వైకెఎం లక్ష్మి ని సన్మానించిన శిష్యులు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'డివైన్ యోగ, ఆక్యుపంక్చర్ సెంటర్' ఆధ్వర్యంలో యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఆదివారం ప్రముఖ అడ్వకేట్ చిదంబరం నాథ్ కవిత నివాసంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డివైన్ యోగ సెంటర్ ఫౌండర్, యోగా గురువు వైకెఎం లక్ష్మి ప్రత్యేక శిక్షణ, పర్యవేక్షణలో ఈ వేడుకలు సాగాయి. ఈ సందర్భంగా ఆమె సాధకులతో కలిసి వివిధ రకాల ఆసనాలు, ప్రాణాయామం చేయించారు. నిత్య జీవితంలో యోగా ప్రాముఖ్యతను, మానసికశారీరక ఆరోగ్యానికి ప్రాణాయామం ఎలా దోహదపడుతుందో ఆమె ఈ సందర్భంగా వివరించారు.కేవలం యోగాసనాలే కాకుండా, పాల్గొన్న వారందరిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపేలా ప్రత్యేక ఆటలను (సరదా పోటీలను) కూడా నిర్వహించారు. యోగా, ప్రాణాయామం, ఆటల కలయికతో ఈ వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా,స్ఫూర్తిదాయకంగా సాగాయి.కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు లక్ష్మి ని పలువురు యోగా సాధకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొని శాలువాతో సన్మానించి విజయవంతం చేశారు.

## ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని తీగల సాయి శ్రేష్ఠతకు గోల్డ్ మెడల్



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ఖానా శాంతి వనం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ మెరిట్ విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని తీగల సాయి శ్రేష్ఠిత 1000 మార్కులకుగాను 997 మరకలతో విశేష ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మెరిట్ విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తు విద్యా ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, పట్టుదల అంకితభావానికి గుర్తింపుగా ఈ పురస్కారాలు అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ జూనియర్ కాలేజ్ చైర్మన్ తీగల భరత్ గౌడ్ , ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి,డైరెక్టర్లు తీగల రాజ్‌కుమార్, కోటిచింతల మమత కుమారి లాడే శివ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల కృషికి లభించిన ఈ గౌరవం కళాశాలకు గర్వకారణమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఉన్నత విజయాలు సాధించి కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనే నిజమైన నివాళి

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్,
మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శి, ప్రొఫెసర్ కె. జ యశంకర్ సార్ 15వ వర్ధంతి సందర్భంగా బాలసము ద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనంలో ఆ యన విగ్రహానికి మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎ మ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పూలమాల వేసి ఘ నంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన కృషి చిరస్మరణీయ మని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశ వ్యాప్తంగా చాటిచెప్పి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీ యంగా నిరూపించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు.తెలంగాణ ఉద్యమానికి ఆయన అందిం చిన సిద్ధాంతపరమైన బలం,దిశానిర్దేశం ఉద్యమ విజ యానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు,స్వయం పాలన సాధించేందుకు జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని అన్నారు.వ్యక్తి గత పదవులు,ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల ఆకాంక్షల సాధన కోసం ఆయన తన జీవితాన్ని అం కితం చేశారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న తర్వాత కూడా జయశంకర్ ఆశయాలను అమలు చే యాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.తెలంగా ణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యా యం వంటి అంశాల్లో ఆయన కలలు కన్న లక్ష్యాలను సాధించడమే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నా రు.రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యో గులు, మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్య మాన్ని ముందుకు నడిపించిన మహోన్నత నాయకుడు జయశంకర్ అని అన్నారు. తెలంగాణ చరిత్ర ఉన్నంత కాలం ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతా యని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.జయశం కర్ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పులి రజినీకాంత్, జోరిక రమేష్, కుసుమ లక్ష్మి నారా యణ,రామమూర్తి,నర్సింహ స్వామి,రవి,వరుణ్, వినయ్, రాకేష్ ,కోటి,రఘు,ప్రవీణ్, రాజశేఖర్,రాము తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కివి పబ్లిక్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరం గల్ నగరంలోని ఎస్ఆర్ఆర్ తోట కరీమాబా ద్‌లో గల కివి పబ్లిక్ స్కూల్ నందు యోగా దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ అన్నదేవర ప్రవీణ్ కుమార పాఠశాల డైరెక్టర్ దాసి రజనీ, కోచ్ రవితేజ, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో జయశంకర్ సార్‌కు నివాళి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**తెలంగాణ సిద్ధాం తకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 15వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రామన్నపేటలో ఘనంగా నివాళులు అర్పించారు. 29వ డివిజన్ లోని రామన్నపేట గ్రంథాలయం వద్ద బిఆర్ఎస్ కోఆర్డినేషన్ కమిటీ నాయకుడు తాళ్లపెల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధం జలి ఘటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాచర్ల రాము, మాజీ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి కుమారస్వామి, గట్టు చందు, గుండు శ్రీనివాస్, మాల్యే రాజు, క్రాంతి, మామూనూరి రాజు, వెంకన్న, చంటి, అరుణ్, కరుణాకర్, జ్యోతి, లలిత, నాగమణి, ప్రేమ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ప్రజాప్రతినిధులు రాజకీయాల్లో రాణించాలి

**ప్రజాపక్షం/జనగామ:** దళిత ప్రజాప్రతినిధులు రాజకీ యాల్లో రాణించాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. ఆదివారం జనగామలోని ధర్మకంచె అంబేద్కర్ కమ్యూనిటి హాల్‌లో మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన దళిత కౌన్సిలర్ల సన్మాన కార్య క్రమం నిర్వయించారు. ఈ సందర్భంగా జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ పగిడిపాటి కరుణాకర్‌రాజు, డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ వంశీ, మేడ శ్రీనివాస్, బొట్ల శ్రీనివాస్, గాదెపాక రాంచందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు దళితులకు అందుతున్నాయని, రిజర్వేషన్లలో దళితులు వివిధ రాజకీయ పార్టీల నుండి గెలుపొంది ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని, దళితుల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అందే విధంగా నామినేటెడ్‌పదవుల్లో కూడా దళితులకు అవకా శాలు కల్పించాలని కోరారు. ఇటీవల గెలుపొందిన దళిత కౌన్సిలర్లు రామగళ్ల విజయ్‌కుమార్, మిద్దెపాక భాస్కర్, సందుపట్ల మంజుల, నీరటి రజిని, పొనుగంటి సువార్త, కడమంచి సుశీల, ఊడుగుల కిష్టయ్య, సజ్జా దుర్గాప్రసాద్, మార్కెట్ కమిటి డైరెక్టర్ బొట్ల నర్సింగరా వులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ, బొట్ల సుగుణ, కరె న్నీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్య క్షులు జేరిపోతుల పరశురామ్, దళిత సంఘాల నాయ కులు నీర్మాల రాములు, మల్లిగారి మధు, మల్లిగారి రాజు, బొట్ల శేఖర్, గిరిమల్ల రాజు, ఊడుగుల నర్సింగరావు, వీరస్వామి, బొట్ల రమేష్, గాదెపాక ప్రసాద్, రాగళ్ల ఉపేందర్, పులి ప్రభాకర్, శేఖర్, తోకల శ్రీను, ముగిగే రవి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ భద్రకాళీ బండ్‌పై అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం /వరంగల్ :** అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ లోని ప్రసిద్ధ భద్రకాళీ బండ్ పై యోగా సాధకులు ఘనంగా యోగా వేడుకలను నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు కుమార్ యోగా ప్రాముఖ్యతను మరియు దాని వెనుక ఉన్న అద్భుతమైన శాస్త్రీయ విషయాలను సవివరంగా వివ రించారు. ఆధునిక జీవనశైలిలో ఎదుర్కొంటున్న మాన సిక ఒత్తిడి, శారీరక రుగ్మతలను పారద్రోలి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందడానికి ప్రతి ఒక్కరూ యోగాను దైనం దిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**వాకర్స్ కు స్ఫూర్తిగా నిలిచిన సాధన**

ఉదయం సమయంలో భద్రకాళీ బండ్ పై వాకింగ్ చేయడానికి వచ్చిన అనేక మంది స్థానికులు.. సాధకులు చేస్తున్న యోగాసనాలను, వారి ఏకాగ్రతను చూసి ఎంతగానో ఆకర్షితులయ్యారు. కేవలం వాకింగ్ మాత్రమే చేస్తున్న వారు కూడా ఈ యోగా సాధనను చూసి ఎంతో స్ఫూర్తి ఇన్స్పిరేషన్ పొందారు. అనంతరం యోగాలో పాల్గొన్న ప్రతి ఒక్క సాధకుడు యోగా వల్ల తమ జీవితాల్లో వచ్చిన సానుకూల మార్పులు, అద్భుతమైన అనుభవాల గురించి ఒకరికొకరు సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి సామూ హిక యోగా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.పాల్గొన్న యోగా సాధకులు ఈ ఉత్సాహభరితమైన కార్యక్రమంలో యోగా సాధ కులు రాజేందర్, తిరుపతి, శ్రీధర్, రవి, కోటేశ్వర్, ప్రభాకర్, మురళి, శ్రీనివాస్, రవీందర్, విజయ్, వేణు, సాగర్, ప్రసాద్, రాజు,గోపాల్, భూషణ్, రాము, సురేష్, అజయ్, రాజేశ్వరావు, అనిల్,శ్రీహర్ష తదిత రులు చురుకుగా పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవిత కాలం పరితపించిన మహనీయులు, తెలంగాణ సిద్ధాంత కర్త,విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి ముద్దు బిడ్డ దివంగత ప్రొఫెసర్ జయశంకర్ 15 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత్రు సంఘం పక్షాన హనుమకొండ జిల్లా సంఘం అధ్యక్షుడు అలు గోజు కృష్ణమూర్తి అధ్యక్షతన హనుమకొండ యాదవ నగర్ లోని సంఘ కార్యాలయంలో సంఘీయుల సమ క్షంలో కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత్రు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమా చార్యులు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతి పితగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, తెలంగాణ సమాజం ఎప్పుడు ఆత్మగౌర వంతో ఉండాలని, వారి చిరకాల స్వప్నమైన తెలం గాణ రాష్ట్రం సామాజిక తెలంగాణ రాష్ట్రంగా మరిం తగా రూపు దిద్దు కోవాలని కోరుకుంటూ వారి ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాత్రు సంఘం పయనిస్తుందన్నారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి వారికి ఘన నివా ళులు అర్పించారు.కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ నాయకులు సంగోజు మోహన్, శ్రీరామోజు నాగరాజారావు,పెండోట సురేష్ కుమార్,వీణవంక సదానందం,పెండోట చక్రపాణి,డాక్టర్ పొడిచెట్టి విష్ణు వర్ధన్,శ్రీరామోజు నాగ సోమేశ్వరాచారి,మహేశ్వరం బిక్షపతి, ఆకోజు సురేందర్ రావు,తాటికొండ మల్లేశ ం,కొక్కొండ రాధాకృష్ణ,రాళ్ళబండి వీరాచారి, బొల్లో జు బ్రహ్మచారితో పాటు రాష్ట్ర, జిల్లా సంఘాల నాయ కులు పాల్గొన్నారు.

## శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు యోగా

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**శారీరక, మానసిక ప్రశాంతతకు యోగా అవసరమని జిమ్ కోచ్ రామాచారి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఫోర్ట్ రోడ్డు, ఎస్ఎం కాలేజీ ఎదురుగా ఆర్ఎం జిమ్ సెంటర్‌లో ఆర్ఎం జిమ్ ప్రొపైటర్, బాడీ బిల్డర్ ఎండి మునీర్, జిమ్ కోచ్, యోగా గురువు శ్రీపాద రామాచా రిలు యోగా చేశారు. ఈ సందర్భంగా జిమ్ కోచ్ చారి మాట్లా డుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి వయస్సుతో సంబంధం లేకుండా శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు యోగాతో పాటు వ్యాయామం ప్రతి రోజు ఉదయం గంట సమయం తప్పనిసరిగా కేటాయించాలని అన్నారు. బాడీ బిల్డర్ కత్తెరపెల్లి ప్రవీణ్ మాట్లా డుతూ ప్రతీ రోజు యోగాకు, వ్యాయామానికి సమయం కేటాయిం చాలని, స్త్రీ పురుషులు తక్కువ వయస్సులోనే షుగర్, బిపి, గుండె పోటు, క్యాన్సర్ తదితర వ్యాధులతో తక్కువ వయస్సులోనే మర ణిస్తూ ఉన్నారని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా చేసిన వ్యక్తుల ఆయుర్దాయం పెరుగుతుం దని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనాలు తెలుపుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటికి ఒక మొక్క నాటి దానిని పెంచి పెద్దది చేసి కాలుష్యం నుండి భవిష్యత్ తరాలను కాపాడాలని ఆర్ఎం జిమ్ సెంటర్ నుండి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాడీ బిల్డర్లు కత్తెరపెల్లి ప్రవీణ్, తోట శివకుమార్, కేడల ప్రసాద్, మోహన్, తరాల రవి తేజ, ఎన్నం వంశీ, బక్కి వరుణ్, సాయిని రాజు, ఎండి నయిం, ఎండి జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## కొండూరులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కొండూరు గ్రామంలోని పిఎం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్స వాన్ని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపా ధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయుడు వివిఆర్ ఆచార్య విద్యార్థు లకు వివిధ రకాల యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నేర్పించి వాటి ఆరోగ్యపరమైన ప్రయోజనాలు, ప్రాముఖ్యతను వివరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమ శిక్షణ పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు వివిధ యోగాస నాలను సమిష్టిగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రఘు, స్వామి, శ్యాంసుందర్, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని జెడ్పిఉన్నత పాఠశా లలో 2006–07 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యా ర్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక్క చోట కలుసుకున్నారు. 20 ఏళ్ల క్రితం కలిసి దూర మైన స్నేహితులంతా ఒకరినొకరు కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని 10వ తరగతి గదుల్లో గత మధురస్మృతులను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన విశ్రాంత ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీసుకున్నారు.

## బచ్చన్నపేటలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద యోగా అని బచ్చన్న పేట గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని



పురస్కరించుకుని బచ్చన్నపేట హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహ కులు రాపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ యోగా మాస్టర్ బొల్లు మల్లేశంను సర్పంచ్ అల్వాల నర్సింగరావు, ఉప సర్పంచ్ బైర రజిత శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెండెం నగేష్, శ్రీనివాస్, సిద్దులు, సుభాష్, వెంకటేషం పంతులు, నర్సింలు, కుసుమాకర్, పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన జితేందర్‌రెడ్డికి సన్మానం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమహంకాళి దేవి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రముఖ దాత ఇమ్మడి జితేందర్ రెడ్డి అక్షరాలా రూ.30వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనను గుడి వేదికపైకి ఆహ్వానించి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. భక్తిభావంతో ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన జితేందర్ రెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సతీష్ కుమార్‌కు పుట్ట మధు పరామర్శ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ నవ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ తండ్రి ఎర్రం సమ్మయ్య ఇటీవల మరణించగా ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సతీష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మృతి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ ప్రగాఢ సానుభూతి తెలిపి సమ్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## సిఇఐఆర్ పోర్టలతో పోయిన ఫోన్లు గుర్తింపు

### బాదితులకు అప్పగించిన పసర సెకండ్ ఎస్ఐ ఎర్రయ్య

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పసర గ్రామానికి చెందిన ఎస్ శ్రావణ్ రెడ్డి తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు అలాగే మొద్దులగూడెం గ్రామానికి చెందిన ఆర్ వెంకటేశ్వర్లు కూడా తన ఫోన్ పోగొట్టుకున్నట్లు పోలీసులకు పోలీస్ ఫిర్యాదు చేశారు ఫిర్యాదులను స్వీకరించిన పసర పోలీసులు సిఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడియెంటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా సాంకేతిక సహాయంతో ఫోన్లను ట్రేస్ చేసి గుర్తించారు అనంతరం బాధితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారి మొబైల్ ఫోన్లను అప్పగించారు ఈ సందర్భంగా బాధితులు తమ పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించి తిరిగి అందించిన పసర పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుడిసెలు నిర్దాక్షిణ్యంగా కూల్చి వేయడం పరమ కిరాతకం

**ప్రజాపక్షం/వరంగల్ :** హనుమకొండలోని గుండ్ల సింగారంలో నిరుపేదల గుడిసెలను కూల్చివేసి నేలమట్టం చేయడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రెవెన్యూ ,మున్సిపల్ సిబ్బంది పోలీసులతో గుండ్ల సింగారంలోని పేదలు కొన్ని యేండ్లుగా నివాసముంటున్న గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేసి గుడిసెలను తొలగించడం అత్యంత దుర్మార్గమన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీనాలీ చేసుకుని జీవించే నిరుపేదల గుడిసెలను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండ గుడిసెలను కూల్చడం అడ్డుకున్న సిపిఐ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం ప్రభుత్వ దమన నీతికి నిదర్శంగా ఉందన్నారు.

ఇల్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి పక్కాగా ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కి, ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే బదులు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి అప్పులు చేసి కట్టుకున్న గుడిసెల నేలమట్టం చేసి పేదలకు నిలువ నీడ లేకుండ చేయడం న్యాయమా, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇలానే ఉంటుందా అని ప్రశ్నించారు. మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు అని చూడకుండ మానవత్వాన్ని మరిచి వారిని నెట్టి వేస్తూ బలవంతంగా గుడిసెలను నేల మట్టం చేయడంతో బియ్యము పప్పులు సామాన్లు, వంట పాత్రలు బట్టలు, పిల్లల పుస్తకాలు నేలమట్టమైన గుడిసెల కిందనే పోవడంతో వారు పడుతున్న బాధలు వర్ణాణాతీతమన్నారు. ఆ మధ్యన ఖమ్మంలో పేదల ఇండ్లను నేలమట్టం చేసిన సంఘటన మరువక ముందే హనుమకొండలో పేదల గుడిసెలను నేలమట్టం చేయడం చూస్తే ప్రభుత్వ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడకుంటే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ప్రొ.జయశంకర్ వర్ధంతి నివాళులు

### నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు
### జయశంకర్ సార్ పేరుతో రాజకీయాలు చేస్తూ,వారి వర్ధంతిని మరచిన ప్రభుత్వం
### బిఆర్ఎస్ నాయకుల ఆరోపణ



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ.కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహాన్ని నీటితో శుద్ధి చేసి, పాలాభిషేకం నిర్వహించి, పుష్పాంజలి ఘటించి ప్రొ.జయశంకర్ కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి దశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు అలుపెరుగని పోరాటం చేసిన ప్రొ.జయశంకర్ కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జయశంకర్ ఆశయ సాధనలో భాగమై, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలందరిని ఏకం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని, 10 ఏండ్లు రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కొరకు పని చేయడం జరిగిందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొ.జయశంకర్ ని పూర్తిగా విస్మరించడం విచారకరం అని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జయశంకర్ సార్ పేరుతో రాజకీయాలు చేస్తూ, వారి వర్ధంతి వేడుకలను కూడా నిర్వహించలేకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఆత్మగౌరవం మీద చిత్తశుద్ధి ఉందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల మాటల్లో జయశంకర్ సార్ ని స్మరిస్తూ వారి చేత ల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా మూల్యం చెలిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, నాయకులు సెగ్గం సిద్దు, మాడా హరీష్ రెడ్డి, నూనె రాజు, పిల్లలమర్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ మండల అధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేరుతో కాంగ్రెస్ పార్టీ రైతులను నిలువునా ముంచుతోందని విమర్శించారు ఎన్నికల ముందు రైతుల వద్ద నుంచి వరి ధాన్యం ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామి ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయొద్దని చెబుతోందంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు వేసంగి సీజన్‌లో వరి ధాన్యం విక్రయించేందుకు రైతులు మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నిర్వహకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు రానున్న వర్షాకాలం సీజన్లోనైనా రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే ఏడు రకాల విత్తనాలు పండిస్తేనే బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం దారుణమని ఎన్నికల ముందు ఈ నిబంధనలు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు ఎన్నికల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు రైతు భరోసా పథకంలో రైతులకు అధిక మొత్తంలో ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించి ఇప్పటికి పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు వెంటనే వానాకాలం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని భూక్య జంపన్న హెచ్చరించారు ఈ సమయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు నరసింహ నాయక్ బిఆర్ఎస్ గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి వెలిసాల స్వరూప మాజీ ఎంపిటిసి లకావత్ చందులాల్ బురెడ్డి మధు చల్వాయి సర్పంచ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పసర మాజీ తాటికొండ శ్రీనివాస చారి సీనియర్ నాయకులు చందర్ దారావత్ పున్నం చందర్ పార్టీ సీనియర్ నాయకులు రాజు కోటగడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు వల్లాల గుల్యాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం కప్పతల్లి ఆటతో చిన్నారుల వేడుకోలు

**ప్రజాపక్షం/సంగెం:** వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో వర్షాలు ముఖం చాటేయడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో మునిగిపోయింది. నైరుతి రుతుపవనాలు ప్రవేశించి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, సాగుకు అవసరమైన వర్షాలు కురవకపోవడంతో నేల నెర్రెలు బారుతోంది. వరంగల్ జిల్లాలో ప్రధానంగా సాగు చేసే పత్తి, మిరప, వరి నార్లు వేయడానికి అదును దాటిపోతుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మరోవైపు పశువులకు మేత, తాగునీరు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ దుర్భర పరిస్థితుల నుంచి తమ గ్రామాన్ని, రైతులను రక్షించాలని ఆ వాన దేవుడిని వేడుకుంటూ, సంగం గ్రామంలోని చిన్నారులు సాంప్రదాయ బద్ధంగా కప్పతల్లి వేడుకను నిర్వహించారు.

**చిన్నారుల గొప్పతనం.. పెద్దల ఆవేదన**

ఈ వేడుకలో పది సంవత్సరాల లోపు చిన్నారులే ముందంజ వేశారు. ఎండవేడిని సైతం లెక్కచేయకుండా, వేప కొమ్మలతో అలంకరించిన ఒక కర్రను భుజాన మోస్తూ, వారు గ్రామంలోని వీధులన్నిటా తిరిగారు. చిన్నారుల ముఖాల్లో వర్షం కోసం పడే అమాయక తపన, వారి నిబద్ధత గ్రామస్తులను కదిలించింది. వేప కొమ్మను మోస్తున్న ఇద్దరు చిన్నారులు, వారి చుట్టూ ఉన్న ప్రజలు వాన దేవుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఈ ప్రాచీన పద్ధతిని పాటిస్తున్నారు. ఒక గ్రామపెద్ద మాట్లాడుతూ, చిన్న పిల్లలు ఎండలో పడే కష్టం చూస్తే ఆ దేవుడైనా కరుణిస్తాడని మా నమ్మకం. వారి మనసు పవిత్రం, అందుకే కప్పతల్లిని ఆడిస్తూ వారు చేసే ప్రార్థనలు తప్పక ఫలిస్తాయి అని ఆవేదనతో చెప్పారు.

**రైతులకు తీరని నష్టం**

వర్షం రాకపోతే ఈ ఏడాది మా బతుకులు ఆగమే" అని సంగం మండలానికి చెందిన రైతులు వాపోతున్నారు. ఇప్పటికే విత్తనాలు కొనుగోలు చేసి, పొలాలను చదును చేసి పెట్టుకున్నామని, వానలు పడకపోవడంతో పెట్టుబడులు మీద పడి అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ కప్పతల్లి ఆట ద్వారా వాన దేవుడు శాంతిస్తాడని, త్వరలోనే వరంగల్ జిల్లా అంతటా సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాచీన ఆచారం.. సామూహిక విశ్వాసం**

కప్పతల్లి ఆట తెలంగాణ పల్లెల్లో ప్రాచీన కాలం నుండి వస్తున్న ఒక ఆచారం. వానలు పడనప్పుడు వాన దేవుడిని కరుణించమని కోరుతూ గ్రామస్తులు సామూహికంగా ఈ పూజలు చేస్తారు. కప్పకు నీటితో స్నానం చేయించి, దానిని పూజించి, ఊరేగిస్తే వాన దేవుడు కరిగిపోతాడని వారి నమ్మకం. చిత్రంలో చిన్నారులతో పాటు పక్కన పెద్దలు కూడా తోడుగా నిలబడటం, గ్రామం మొత్తం వర్షం కోసం ఎదురుచూస్తున్న సామూహిక విశ్వాసానికి ప్రతీక.

ప్రభుత్వం ఆదుకోవాలి

ఈ కష్టకాలంలో ప్రభుత్వం స్పందించి, వర్షాలేక ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ పంటల గురించి అవగాహన కల్పించాలని, విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిన్న పిల్లలు పడుతున్న కష్టం వృథా కాకూడదని, వారి పవిత్రమైన వేడుకోలు చివరకు వాన దేవుడిని కరిగించి, తొలకరి జల్లులు కురుస్తాయనే నమ్మకంతో రైతులు ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తలలేక యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ సమీర్ (28) తండ్రి షబ్బీర్ ప్రతిరోజు కుటుంబ పోషణలో భాగంగా ఊరూరు తిరిగి మార్కెట్లలో చెప్పుల వ్యాపారం చేస్తుండేవాడు అదే తరహాలో శనివారం దుబ్బాక మార్కెట్ ఉండడంతో అక్కడికి వెళ్లి తన మార్కెట్లో తన చెప్పుల మూటను వదిలి అనంతరం బండిపై చెరువు దగ్గరకు వెళ్లి చెరువులో దూకి చనిపోయాడని పోలీస్ నివేదికలో తెలిపారు. కుటుంబంలో గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండే సమీర్ ఆకస్మాత్తుగా చనిపోవడం వల్ల గ్రామంలో విషాదశాల అమ్ముకున్నాయి. కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక సమీర్ కు ముగ్గురు ఆడపిల్లలు భార్య ఉన్నందున కుటుంబ పోషణ బరువై ఆత్మహత్య చేసుకున్నాడని వారు తెలిపారు.

## భక్తులతో కిక్కిరిసిన ఏడుపాయల క్షేత్రం..

### వనదుర్గమ్మకు తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు

### క్యూలైన్లు క్లియర్ చేసిన ఆలయ ఇఒ



**ప్రజాపక్షం/పాపన్నపేట:** వనదుర్గమ్మ వనంలో ఎటు చూసినా జనమే జనం.. అందరిలో భక్తి భావం.. ఆధ్యాత్మిక వాతావరణం.. ప్రతి నోట వన దుర్గమ్మ నామస్మరణ, దేశంలోనే రెండో వనదుర్గా మాత ఆలయంగా, జనమేజయుని సర్పయాగస్థ లిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్న పేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆది వారం భక్తులతో జనసంద్రమైంది. దర్శనానికి గంట తర బడి భక్తులు వేచి ఉన్నప్పటికీ ఆలయ ఈవో దగ్గర ఉండి త్వర త్వరగా దర్శనమం అయ్యే విధంగా సిబ్బందిని అలర్ట్ చేశారు. భక్తులకు వారాంతపు సెలవు రోజు కావ డంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిస రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వ హించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగ రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తర లివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచ రించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ల మధ్య బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. చల్లంగా చూడమ్మా.. వనదుర్గమ్మ తల్లి.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చ కులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజే శారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా మయూరి నాట్య కళాక్షేత్రం 20వ వార్షికోత్సవం

### ఓరుగల్లు కళలను ప్రపంచానికి చాటాలి

### కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** కళలకు కానాచిగా పేరు ఉన్న ఓరుగల్లు నగరంలో నిత్యం ఎక్కడో చోట అందెల రవ ళులు వినిపిస్తూనే ఉంటాయి. తాజాగా శనివారం నగరం లోని కాళోజి కళాక్షేత్రం వేదికగా జరిగిన మయూరి నాట్య కళాక్షేత్రం చిన్నారులు పెద్దయెత్తున ప్రదర్శించిన అద్భుత నృత్యాలు ఓరుగల్లు ప్రతిభను చాటాయి. నాట్యాచారిని కుండె అరుణ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సుమారు 200 మంది చిన్నారులు ఒకటా రెండా మొత్తం 70కి పైగా అద్భుత నృత్యాలను ప్రదర్శించి అలరిం పజేశారు. చక్కని ఆహార్యంతో, ఏకరూప దుస్తులతో, వేది కపై నర్తించిన తీరు ప్రేక్షకుల్ని మంత్ర ముగ్ధుల్ని చేశాయి. వేడుకల్లో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారుల ప్రతిభ తనను ఎంతగానో ఆక ట్టుకుందని చెప్పారు. ఓరుగల్లు ప్రతిభకు కొదవలేదని దానిని విశ్వవ్యాప్తం చేయాలన్నదే తమ 'కుడా' అభిమత మని చెప్పారు. తెలంగాణలోనే కళలకు కేంద్ర బిందువుగా విరజిల్లుతున్న ఓరుగల్లు నగరంలోని కాళోజి కళాక్షేత్రం దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద ఆడిటోరియంగా అభివ ర్ధించారు. నగరంలోని కళాకారులందర్ని ఏకం చేసి పెద్ద యెత్తున ఉత్సవం నిర్వహిస్తామన్నారు. కుడా ఆధ్వర్యంలో కళలకు కళాకారులకు పెద్దపీట వేస్తామని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ గ్రీవెన్స్ అధికారి చిన్నారావుతో పాటు కూచి పూడి పరిశోధకురాలు డాక్టర్ శ్రీదేవి, ఆదర్శ న్యాయ కళా శాల చైర్మన్ బూర విద్యాసాగర్ గౌడ్, చక్రవర్తి హాస్పటల్స్ అధినేతలు డాక్టర్ తరుణ్ రెడ్డి, చంద్రిక రెడ్డి, రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రామకృష్ణ, డాక్టర్ శ్రవణ్, అశోక్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు పి వేణుమాధవ్, టి నరేం దర్, పెరుమాండ్ల వెంకట్, ఏఎస్ఓ మేడ ప్రవీణ్, అనేక మంది ప్రముఖులు పాల్గొన్న ఈ సదస్సుకు తొలిత కళాని లయం చైర్మన్ కుండె రాజ్‌కుమార్ స్వాగతం పలికారు. 20వ వార్షికోత్సవంలో పాల్గొన్న కళాకారులందరికి జ్ఞాపిక లను బహుకరించారు.

## ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం

### కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి



**ప్రజాపక్షం, కమలాపూర్:** ప్రతి పౌరునికి తన కుటుంబ సభ్యులు, తాను మాత్రమే బాగుండాలనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉన్నప్పటికి నా ఊరు బాగుండాలి అనే సంకల్పం ఉన్న ప్రతి వ్యక్తికి ఒక గుర్తింపు ఉంటుంది. అలాంటి గుర్తింపు పొందాలంటే ప్రతి పౌరుడు తన కోసం కాకుండా అందరికి కోసం శ్రమ చేయడమే గొప్పతనం ఆ గొప్పత నాన్ని ప్రజల, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు మొట్టమొదటిగా శ్రీకారం చుట్టిన కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పాలకవర్గం గొప్పతనమని కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు.

**శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న కాజీపేట పింగిళి ప్రశాంత్ రెడ్డి...**

గ్రామానికి సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో సర్పంచ్ పబ్బు సతీష్ ఆధ్వర్యంలో చేపట్టిన వారంలో ఊరి కోసం ఒకరోజు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి తన సిబ్బంది, కమలాపూర్ గ్రామపంచాయతి పాలకవర్గం సభ్యులు, సిఐ నవీన్, ఎస్ఐ దిలీప్, కమలాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పసుగట్ల స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, యువత, గ్రామస్తులతో కలిసి వీధుల్లో చెత్తాచె దారాన్ని తొలగించి స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహిం చారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవ సరమని, ప్రతి ఒక్కరు వారానికి ఒకరోజు గ్రామం కోసం కేటాయిస్తే పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని ఏసిపి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రత అనేది కేవలం గ్రామపంచాయతి లేదా ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. కమలాపూర్ సర్పంచ్ సతీష్ చేపట్టిన వారంలో ఊరి కోసం ఒకరోజు కార్యక్రమం చాలా ఆదర్శవంతమైనదని, ప్రజలు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకకు సహకరించడం అభినందనీయం అని, ఇలాంటి కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో జరగాలని, సమాజ సేవలో పోలీస్ శాఖ ఎప్పుడు ముందుంటుందని అన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### ఎస్సై శంకర్

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలం పరి ధిలో ముసలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అంతర్జాతీయ యోగా దినో త్సవంనిర్వహించారు. ఎస్సై శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లా డుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభి స్తుందని ఎలాంటి వ్యాధులు దరి చే రవని ప్రతిరోజు యోగ చేయాలని తెలిపారు. వి ద్యార్థులతో కలిసి యోగ ఆసనాలు చేశా రు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం



కొప్పుల శేషారెడ్డి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని సీతానగర్ గ్రామంలో అంజలి బాగేష్, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆదివారం అల్లదుర్గ్ మండల పార్టీ అధ్య క్షులు కొప్పుల శేషారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల హామీల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్య క్షులు బలరాం, డిసిసి జిల్లా కార్యదర్శి అంజ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు బేతయ్య, సాయిలు, బెత్తయ్య, రామకృష్ణ, నర్సింలు, సంతోష్, కిష్టయ్య, విరికి మర్యాద పూర్వ కంగా శాలువ తో సత్కరించారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపిను కలిసిన యువ నాయకులు



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** మెదక్ జి ల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామ సర్పంచ్ రాజనాల చిత్ర రఘు యు వ నాయకులతో కలిసి ఆదివారం దుబ్బా కలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎంపీతో మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారా నికి, గ్రామ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటా యించాలని కోరుతూ వినతి పత్రం అంద జేశారు. రఘునందన్ రావు సానుకూ లంగా స్పందించినట్లు వారు తెలిపారు. నాయకులు శ్రీకాంత్ యాదవ్, రాము గౌడ్, మాజీ వార్డు సభ్యులు శ్రీహరి గౌడ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళీమాత ఆలయంలో మొక్కులు నాటిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/వెల్దుర్తి :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జలాల్పూర్ గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళికామాత దేవా లయం వద్ద నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వనమోహత్స వంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శాకారం శ్రీని వాస్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెన్నవరం మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్, వెన్నవరం శ్రీనివాస్ రెడ్డి, ప్రతాపరెడ్డి, జగ్గా అశోక్ గౌడ్, సర్పంచులు రంగారెడ్డి రంగి కృష్ణ, సాయిలు తదిత రులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### సర్పంచ్ అమృత అశోక్‌గౌడ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో గ్రామస్థులందరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ బాసంపల్లి అమృతఅశోక్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మంచినీటి సరఫరా కోసం 470 మీటర్ల పైపు లైన్ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు పాలకవర్గం సహకారంతో అన్ని విధా లుగా గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. గ్రామప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ గన్యానాయక్, బాసంపల్లి అరవింద్‌గౌడ్, వార్డు సభ్యులు పోచయ్య, అరుణ్, లలిత, నాగమణిసంతోష్, నాయకులు నాగ్యారి యాదగిరి, రాయిని రాములు, నర్సింలు, దశరథ, రాజు, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రహదారులు, ఇతర అనేక ప్రజా సమస్యల పరి ష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో జూన్ నుండి ఆగస్టు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై పోరు యాత్ర నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు తెలిపారు. ఆది వారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సీపీఎం మండల కమిటి సమావేశం నక్క యాకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాజు హాజరై మాట్లాడుతూ ప్రజ లకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించడంతో పాటు పెరుగుతున్న ధరలను నియంత్రించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 29న ప్రతి ప్రభుత్వ, ప్రైవేట పాఠశాలలను సీపీఎం పార్టీ బృందాలు సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తెలుసుకో వడం జరుగుతుందన్నారు. ఆ సమస్యల పరిష్కారంపై ఎంఆర్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి గుర్తించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వినతిపత్రాలు అందజేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాజు, నాయకులు షబానా, ఉప సర్పంచ్ గంగరాజు, సుధాకర్, భిక్ష పతి, సమ్మయ్య, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## ఇడబ్ల్యుఎస్ ఆదాయ పరిమితి పెంచాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈడబ్ల్యుఎస్ ఆదాయ పరిమితిని పెంచాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డా. మాదంశెట్టి దరూధిని, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు గంగి శెట్టి ప్రమోద్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా ఆర్యవైశ్య మహా సభ మూడవ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జఫర్‌గడ్ మండల కేంద్రంలో ఆది వారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ఈడబ్ల్యుఎస్ ఆదాయ పరిమితిని రూ.8ల క్షల నుండి 18 లక్షల వరకు ప్రభుత్వం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అనూజ, స్రవంతి, కృష్ణమూర్తి, యుగంధర్, సోమన్న, అశోక్, సోమన్న, బోనగిరి శ్రవణ్‌కుమార్, రేవూరి శ్రీని వాస్, రవీందర్, కమల, స్రవంతి, దొడ్డ ఉమ, హరిశంకర్, నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోఅడ్డా డ్రైవర్‌కు హరీష్ రెడ్డి అన్న ఆర్థిక చేయూత



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** రామగుండం ప్రాంతంలోని పొట్యాల గ్రామ ఆటో అడ్డాకు చెందిన ఆటో డ్రైవర్ జీడికంటి చిరంజీవి ఇటీవల జరిగిన ఘోర ఆటో ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం కారణంగా జీవనోపాధిని కోల్పోయిన ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డిని సంప్రదించారు. చిరంజీవి పరిస్థితిని తెలుసుకున్న వ్యాల్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించి, వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.హరీష్ రెడ్డి చూపిన మానవతా దృక్పథానికి స్థానిక ప్రజలు, ఆటో కార్మికులు మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కష్టకాలంలో ఆదుకోవడం ద్వారా ఆయన మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారని వారు పేర్కొన్నారు.

## ఐవివైలో ఘనంగా యోగా, ఫాదర్స్ డే వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ సీతారాంపూర్ లోని ఐవీవై విద్యా సంస్థల, సిద్ధార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈషా ఫౌండేషన్ సహకారంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, ఫాదర్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేశ్, కో చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్లు పసుల జయశ్రీ, స్వప్న, ప్రిన్సిపల్ లలిత, ఈషా ఫౌండేశన్ గురువులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈషా ఫౌండేషన్ గురుకులానికి చెందిన హాఠ యోగ శిక్షకులు పృథ్వి, ప్రణవి ఓంకారంతో ప్రారంభించి పలు రకాల యోగాసనాలు చేయించి వాటి వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని యోగసనాలు వేశారు. ఈసందర్భంగా ఐవీవై విద్యా సంస్థల వ్యవస్థాపకులు కో చైర్మన్ మాట్లాడుతూ నేటి వేగవంతమైన ప్రపంచంలో పిల్లలకు మార్కులతో పాటు మానసిక ప్రశాంతత కూడా చాలా అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే రేపటి శక్తివంతమైన భారత దేశానికి పునాదులని అన్నారు. రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కేశవపట్నంలో యోగా దినోత్సవం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల కేంద్రంలో ఆదివారం యోగా దినోత్సం పురస్కరించుకొని కేశవపట్నం జడ్పీ హైస్కూల్ల్ యోగ గురువు గొపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యోగ గురువు మాట్లాడుతూ యోగ సతాంజలి గురువుచే ప్రారంభమై భారత ప్రదాని నరేంద్ర మోడి చొరవతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు.యోగాను ప్రతి ఒక్కరు జీవితంలో బాగం చేసుకోవాలని తద్వారా అనేకమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి ఎనుగుల అనిల్, కేశవపట్నం ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్,సీనియర్ క్రీడాకారులు వంగోజు సంపత్,బిజెపి నాయకులు కొయ్యడ అశోక్, దాసరపు నరేందర్, రాసమల్ల శ్రీనివాస్, సాయిప్రకాష్, సారయ్య, శ్రీనివాస్, నరసయ్య, కుమార్, శ్రీకాంత్, పాల్గోన్నారు.

## పద్మశాలి సేవా, యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/రామడుగు :** మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో పద్మశాలి సేవా సంఘం యువజన సంఘం ఎన్నికలు ఆదివారం సంఘం ఆవరణలో జరిగాయి. ఈ ఎన్నికలను ఎన్నికల అధికారిగా జిల్లా పద్మశాలి నాయకులు లయన్స్ క్లబ్ గవర్నర్ మోర భద్రేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా కొలిపాక మల్లయ్య, ఉపాధ్యక్షులుగా కొలిపాక మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక కమలాకర్, కార్యనిర్వహక కార్యదర్శిగా రాంపల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మచ్చ గంగయ్య, కోశాధికారిగా సిరిపురం మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా నల్ల శ్రీనివాస్, కొలిపాక నాగరాజ్ కొలిపాక లక్ష్మ ణ్, అలువాల శంకర్ లు ఎన్నికయ్యారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా అలువాల విష్ణు, ఉపాధ్యక్షులుగా కొలిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రుద్ర నాగరాజ్, కార్యనిర్వహక కార్యదర్శిగా మామిడాల నాగరాజ్, సంయుక్త కార్యదర్శిగా అలువాల గంగాధర్, కోశాధికారిగా కొలిపాక ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక కమలాకర్, ఎలిగేటి మహేశ్, గోనే రమేశ్ ఎలిగేటి మహేశ్, ఎన్నం రామాంజనేయులను ఎన్నుకున్నారు. సలహాదారులుగా సిరిపురం సత్యానారాయణ, మచ్చ లచ్చయ్య, అలువాల సత్యనారాయణ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో యోగా సాధన



**ప్రజాపక్షం/జమ్మికుంట :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బిజేపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో యోగా గురువు దాసరి రవీందర్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ వేల సంవత్సరాల ముందే యోగులు, రుషులు యోగా ద్వారా శారీరక పుష్టి, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని నిరూపించారని అన్నారు. కానీ బ్రిటీష్, విదేశీ పరిపాలనలో దేశ సంస్కృతి, సంప్రదాయాలను ధ్వంసం చేశారని అన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి రాగానే మన దేశంతోపాటు ప్రపంచ దేశాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని మోడీ ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను తెలిపిన గొప్ప వ్యక్తని కొనియాడారు. ప్రపంచ దేశాలన్నీ ఈరోజుని యోగా దినోత్సవంగా పాటిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్ ఠాకూర్, కైలాసకోటి గణేశ్, ఆకుల తిరుపతి , కొండ్లె నగేశ్ , రాకేశ్ ఠాకూర్, రమారెడ్డి, గంగాభవాని, పల్లపు రవి, నసీరుద్దీన్ బల్సుకూరి రాజేశ్, అప్పాల రవీందర్ యాంసాని సమ్మయ్య, గండికోట సమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద రైతుల భూములను లాక్కుంటే ఊరుకునేది లేదు



**ప్రజాపక్షం/ముత్తారం :** దడియాపూర్ లోగత 40 సంవత్సరాలుగా దర్యపూర్ ఉమ్మడి గ్రామ రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను ప్రభుత్వం ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, కనీసం కారణం కూడా తెలపకుండా బలవంతంగా లాక్కోవాలని చూడటం అత్యంత దుర్మార్గమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ.దశాబ్దాలుగా పేద ప్రజలు నమ్ముకున్న ఈ భూములకు గత ప్రభుత్వాల హయాంలోనే ప్రభుత్వ పథకాల కింద కరెంట్ పోల్స్,బావుల మంజూరు వంటివి జరిగాయని,నాటి నుండి నేటి వరకు వారు కష్టపడి పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నారని గుర్తుచేశారు.

రత్నాపూర్‌లో ఒక న్యాయం.. దద్యాపూర్‌లో ఒక న్యాయమా..? గతంలో రత్నాపూర్‌లో ఒక ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సేకరించిన అసైన్డ్ భూములకు ప్రభుత్వం చట్టబద్ధంగా నష్టపరిహారం చెల్లించింది.అక్కడ రైతులకు న్యాయం చేసిన ప్రభుత్వం, ఇక్కడ దద్యాపూర్ పరిధిలో మాత్రం ఎలాంటి పరిహారం ఇవ్వకుండా, అసలు అక్కడ ఏం నిర్మిస్తున్నారో.. దానివల్ల ప్రజలకు వచ్చే లాభం ఏంటో చెప్పకుండా దౌర్జన్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి?" అని ప్రశ్నించారు. అధికారుల చుట్టూ రైతులను తిప్పుతూ అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.రైతులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి, అక్కడ ఏం నిర్మిస్తున్నారో స్పష్టత ఇచ్చిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేద రైతుల పొట్టగొట్టి, ప్రైవేటు ఆస్తులను కూడబెట్టేలా ఉన్న మంత్రి చర్యలను తాము అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ఎంఆర్ఓ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలకు కూర్చుంటామని, బాధితులకు న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

## మృతుడి పిల్లల విద్యాభ్యాసం కోసం చేయూత



**ప్రజాపక్షం/జమ్మికుంట :** జమ్మికుంట పద్మశాలి వీధికి చెందిన ఆడెపు లక్ష్మ ణ్ ఇటీవలే మృతి చెందగా మృతుడి పిల్లల ఉన్నత అభ్యాసం కోసం స్థానిక వేద పండితులు డింగరి హరికృష్ణమాచార్యులు, స్థానిక వ్యాపారి గర్రెపల్లి అరుణ్ మార్కెండేయ గ్రూప్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో విద్యా సహాయ నిధిని సేకరించారు. దాతలు 1 లక్షా 36 వేల విరాళాలను అందజేయగా ఆదివారం మృతుని భార్య కావ్య, కుమారుడు కార్తిక్, కూతురు సాహితికి అందజేశారు. సాహితి బిటెక్ రెండవ సంవత్సరం, కుమారుడు 9వ తరగతి చదువుతున్నారు. గుమాస్తాగా పని చేస్తున్న లక్ష్మ ణ్ మృతితో పేద కుటుంబానికి సహాయం చేసేందుకు చేయూతనివ్వడంతో కూతురు పేరిట 1 లక్ష ఫిక్స్డ్ డిపాజిట్ చేసి మిగతావి నగదును అందజేశారు. దాతలు డింగిరి హరికృష్ణ ఆచార్యులు, గర్రెపల్లి అరుణ్, కేదారేశ్వర్, బచ్చు వీరులింగం, గుడిపాటి వీరారెడ్డి, అరుకాల వీరేశలింగం, విఠల్‌దాస్, శ్యాంసుందర్, జి.బలరాం, బొద్దుల రవీందర్ తదితరులు చేయూతనిచ్చినవారిలో ఉన్నారు.

## ఎలగందల్ ఖిలాలో యోగాసనాలు వేసిన పోస్టల్ సిబ్బంది

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎలగందుల ఖిలాలో పోస్టల్ సిబ్బంది యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారుల నుంచి సిబ్బంది వరకు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సౌత్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ చంద్రమోహన్ ఎలగందుల ఎస్పీఎం ఎం.స్వామి, ముకరంపుర సతీష్ , యోగా శిక్షకుడు డి. మల్లేశంతోపాటు 20 మంది పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫాదర్స్‌డే సందర్భంగా ఉచిత థైరాయిడ్ క్యాంపులు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** ఫాదర్స్ డే సందర్భంగా ఆదివారం నగరంలోని వాసుదేవ ఆసుపత్రిలో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ , అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137ఏ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ హార్మోన్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి మూడు నెలలకోకసారి ఉచిత స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ క్యాంపులో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మూడు నెలలపాటు ఉచిత వైద్య సంప్రదింపులు అందించబడుతాయని అవసరమైన ఇతర పరీక్షలను ప్రత్యేక రాయితీ ధరలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సునీల్ రాజ్ అశోక్, సాయి మేఘన, తేజ, సాయి ప్రీతమ్ , వాసుదేవ ఆసుపత్రి సిబ్బంది, అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేశ్ కోల అన్నారెడ్డి, పుల్లల శ్యామ్, వీడీజీ 1 ప్రసాద్, సాగర్ ఇతర అలయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో ఏఏ ఫౌండేషన్ వెల్ఫేర్ చారి ట్రబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎండి వాజియోద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సదర్భంగా స్థానిక సర్పంచ్ బోలెద్ల కమల హాజరై ప్రారంబించారు.ఆనంతరం వైద్యులు గ్రామస్థులకు బిపి,షుగర్ తదిత వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని ఉద్దేశంతో యోగ డే సందర్భంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,వైద్యులు మహమ్మద్ ఉత్సద్,గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.